## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.13-04-2017.**

# అయూబ్ ఖాన్ హత్య కేసులో నిందితుల అరెస్టు

ది.21.12.2016వ తేది కృష్ణాజిల్లా, జీకొండూరు పోలీసు వారికి వెలగలేరు వద్ద అయూబ్ ఖాన్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ రోడ్డుప్రక్కన రోడ్డుప్రమాదంలో చనిపోయి ఉన్నాడని అతని పెద్ద కుమారుడు అయిన సద్దామ్ హుస్సేన్ ఇచ్చిన పిర్యాదు మేరకు యాక్సిడెంట్ డెత్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, మెడికల్ డాక్టర్ ఇచ్చిన నివేదిక, అయూబ్ ఖాన్ సోదరులు ఇచ్చిన సాక్షాల ఆదారంగా హత్యకేసుగా మార్పు చేసి ది.27.03.2017వ తేదిన కృష్ణ లంక పోలీసు స్టేషన్‌కు పంపడమైనది.

మొదటి రోజునుంచి ఈ హత్య ఎన్నో అనుమానాలను రేపి ఎన్నో సంచలన వ్యాఖ్యలకు తావిచ్చింది. వీటన్నింటిని తెరదించి అసలిముద్దాయిలను పట్టుకోవాలని నగర పోలీస్ కమీషన్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారు అదికారులను ఆదేశించి ప్రత్యేక చర్యలను చేపట్టారు. దీనిలో భాగంగా లాండ్ ఆర్డర్-2 శ్రీ పాలరాజు ఐ.పి.యస్ గారు ఆదేశాల మేరకు ఎ.సి.పి సౌత్ జోన్ శ్రీనివాసరావుగారి ఆద్వర్యంలో కృష్ణ లంక పోలీసు వారు కేసును వేగవంతం చేసి ఈకేసులో ముద్దాయిలను ఈ రోజు 13.04.2017న గుంటూరులో అరెస్టు చేయడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే... అయూబ్ ఖాన్ పోలీసు హెడ్ కానిస్టేబుల్‌గా సి.ఎ.ఆర్ నందు పనిచేస్తున్నాడు అతనికి ఇద్దరు ఆడపిల్లను, ఇద్దరు మగపిల్లలు. అయూబ్ ఖాన్‌కు ముగ్గురు తమ్ముళ్ళు. సుమారు 6 నెలల క్రితం అయూబ్ ఖాన్ తండ్రి అల్లా భక్షు పేరన ఉన్న పెడనలో ఉన్నటువంటి 2.50 సెంట్ల పోలాన్ని అమ్మకానికి పెట్టి అగ్రిమెంట్ ద్వారా 50 లక్షలు తీసుకోవడం జరిగింది. అందులో అయూబ్ ఖాన్ వాటాగా వచ్చే 10 లక్షల రూపాయలను కుటుంబానికి అంద చేయకపోవడంతో అతని భార్య పిల్లను అతనిపై కోపంగా ఉన్నారు సదరు విషయమై అయూబ్ ఖాన్ తమ్ముళ్ళకు మరియు అతని కుటుంబసభ్యులకు తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి.

ఈ క్రమంలో ది.19.12.2016వ తేది న అల్లా భక్షు భార్య చనిపోయిన 40రోజుల కార్యక్రమంలో అయూబ్ ఖాన్ ఇంట్లో జరగగా ఆ కార్యక్రమంలో అయూబ్ ఖాన్ చిన్న కుమారుడు ఇమ్రాన్ హుస్సేన్ స్నేహితులు వచ్చి బోజనాలు చేయగా వారి వలన బోజనాలు సరిపోలేదని అయూబ్ ఖాన్ తమ్ముడు అయిన షేక్ సులేమాన్ వారితో గొడవపడి అడ్డు వచ్చిన అయూబ్ ఖాన్ కూతుళ్ళను అసభ్యకరంగా తిట్టినాడు. ఈ సందర్బంలో అయూబ్ ఖాన్ తమ్ముడు పక్షనే నిలిచాడు, ఈ విషయమై ది.20.12.2016వ తేది రాత్రి 08.30 గంల సమయంలో శిఖామణి సెంటర్ వద్ద అయూబ్ ఖాన్ కొడుకులు, తమ్ముళ్ళు గొడవ పడ్డారు. అక్కడకు వచ్చిన అయూబ్ ఖాన్‌తో పెద్ద కుమారుడు సద్దామ్ హుస్సేన్ బాబాయిలు అమ్మను, అక్కల గురించి అసభ్యకరంగా తిడుతున్నారు అనగా అయూబ్ ఖాన్ ఏమీ మాట్లాడ పోయేసరికి అతని కుమారులు గొడవ పడగా దానికి అయూబ్ ఖాన్ మీ అమ్మగురించి నేను నోరు విప్పితే మీరు విజయవాడ వదిలి వెళ్ళి పోతారు అని తిట్టగా అంతటా అక్కడకు వచ్చిన ఇమ్రాన్ హుస్సేన్ స్నేహితులైన ప్రభు, మీరా, అశోక్‌లు వచ్చి వారిని తీసుకుని వెళ్ళిపోయినారు.

**(మిగతా.... 2వ పేజిలో...)**

ఇంటికి వెళ్ళిన అయుబ్‌ఖాన్ కుమారులు వారి తల్లి మరియు అక్కతో జరిగిన విషయం చెప్పినారు. సుమారు రాత్రి 10.30 గంటలకు అయుబ్ ఇంటికి రాగా సదరు విషయంపై గొడవపడగా చిన్నకుమారుడు సద్దాంహుస్సేన్ అలిగి ఇంటినుండి గవర్నర్‌పేట ఏరియాలోని ఒక లాడ్జిలో ఉన్న తన స్నేహితుల వద్దకు వెళ్ళాడు. ఇంటివద్ద అయుబ్‌ఖాన్ తన కుతుళ్ళను మరియు బార్యను అసభ్యకరంగా తిట్టడంతో కోపం వచ్చిన పెద్దకూతురు నీలోఫర్ సుల్తానా (30) తన తమ్ముళ్ళకే సపోర్టు చేస్తూ కూతుళ్ళను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఏవిధంగానైనా అతని అడ్డుతోలగించుకోవాలనే ఉద్ధేశంతో ఇంటి బయట ఉన్న క్రికెట్ బ్యాట్ తీసుకుని ఆయుబ్‌ఖాన్ తలపై మోదింది. ఈ క్రమంలో ఆయుబ్‌ఖాన్ అక్కడికక్కడే మృతిచెందింది. ఆ అరుపు విని బయటకు వచ్చిన ఆయుబ్‌ఖాన్ తండ్రి  అల్లాభక్షు రాగా అతనిని ఆయుబ్ భార్యా అతన్ని తీసుకెళ్ళి పక్కన కూర్చోనపెట్టింది. వెంటనే ఆయుబ్ చిన్న కుమార్తె లాడ్జిలో ఉన్న తన తమ్ముడికి ఫోన్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో ఫోన్ పనిచేయలేదని అతని మిత్రుడైన ప్రభుకు ఫోన్ చేసి తన తమ్ముడికి జరిగిన విషయాన్ని చెప్పింది.

వెంటనే ఇంటికి వచ్చి, ఈ విషయం బయటకు తెలిసిత్తే వారిపై హత్యకేసు పడుతుందని ఏదైనా ప్రమాదంలో చనిపోయినట్లుగా సృష్టిస్తే వారిపై ఎటువంటి కేసులు ఉండవనే ఉద్ధేశంతో గతంలో తన తండ్రికి వెళగలేరులో జరిగిన యాక్సిడెంట్ దృష్టిలో ఉంచుకుని అదేవిదంగా చిత్రికరించడానికి పెద్దకుమారుడు మరియు పెద్దకుమార్తె కారులో తండ్రి మృతదేహాన్ని తీసుకుని వెళ్ళగా చిన్న కుమారుడు ఆకారును మోటరు వాహనంపై అనుసరించాడు. వెలగలేరు ప్రాంతంలో రోడ్డు ప్రక్కగా శవాన్ని పడేసి, అతని పక్కగా చిన్న కుమారుడు వేసుకువెళ్ళిన బైకును శవం ప్రక్కగా పడవేసి ఇంటికి వచ్చేశారు. తరువాత రోజు ఉదయాన్నే యాక్సిడెంట్ కేసుక్రింద జి.కొండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినారు.

ఈ కేసులో వారు ప్రయాణించిన ప్రదేశాలలో ఉన్న సి.సి.కేమేరాలో ఉన్న నిడివిని ఆధారంగా చేసుకుని మరియు ఇతర వివరాలను ఆధారంగా చేసుకుని నిందితులను గుర్తించి, వారిని గూరించి  ఆచూకీ తీసుకునే సమయంలో వారు పరారు అయినారు. ఈ క్రమంలో వారు దేశంలోని పలుప్రాంతాలను తీరిగి గుంటూరు వచ్చిన సమయంలో కృష్ణలంక పోలీసుల వారికి వచ్చిన ప్రక్క సమాచారం మేరకు నిందితులను అదుపులోనికి తీసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

---xxx---